జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## వరంగల్

హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం

మంగళవారం 25, ఫిబ్రవరి, 2025 www.prajajyothinews.com పేజీలు : 6


## మరిపెడలో కల్వకుంట్ల కవితకు ఘన స్వాగతం



**మరిపెడ, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి)**
తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలో సోమవారం టిఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయం సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు ఆమెకు పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. కల్వకుంట్ల కవిత మరిపెడకు రావడంతో టీఆర్ఎస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకుంది. మరిపెడ మండలంలోని చిల్లంచర్ల గ్రామంలో జాగృతి సభ్యురాలు మాధవి గృహప్రవేశం సందర్భంగా కార్యక్రమానికి హాజరైన కవిత అనంతరం మరిపేడ మండల కేంద్రం మీదుగా మహబూబాబాద్కు చేరుకున్నారు. ఈ క్రమంలో గ్రామాలు పట్టణంలో గులాబీ శ్రేణులు ఆమెకు అడుగున అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కవిత ప్రజలకు అభివాదం చేసుకుంటూ ముందుకు సాగి పోయారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వొద్దు

- జిల్లా కలెక్టర్ డా. సత్య శారద
- ఎమ్మెల్సీ పోలింగ్ విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలి
- పీఓలు, ఏపీఓ ల శిక్షణ తరగతుల్లో కలెక్టర్




**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):**

వరంగల్–ఖమ్మం–నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సంబంధించి ఈ నెల 27న చేపట్టనున్న పోలింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలసి వరంగల్– ఖమ్మం –నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల విధులకు నియమించబడిన పిఓ, ఏపిఓ, సూక్ష్మ పరిశీలకుల రెండవ శిక్షణ కార్యక్రమానికి హాజరై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పీఓలు, ఏపీఓలను ఉద్దేశించి కలెక్టర్ కీలక సూచనలు చేశారు. శిక్షణ తరగతులను చక్కగా ఆకళింపు చేసుకుని ఎన్నికల విధులకు సంబంధించిన అన్ని అంశాలపై అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. ఇదివరకు నిర్వహించిన ఎన్నికల విధులే కదా అని శిక్షణ తరగతులను తేలికగా తీసుకోకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలకు సంబంధించిన ప్రతి ఒక్క అంశాన్ని తెలుసుకోవాలని సూచించారు. ప్రధానంగా అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే, శాసన మండలి ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కొంత భిన్నంగా ఉంటుందన్నారు. బ్యాలెట్ పద్ధతిన జరిగే ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియలో ఓటింగ్ నిర్వహణకు ఒకింత ఎక్కువ వ్యవధి పట్టే అవకాశాలు ఉన్నందున ఓపిగ్గా, సంయమనంతో వ్యవరిస్తూ సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. 27వ తేదీన ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ సమయం ఉంటుందని, గడువు లోపు పోలింగ్ కేంద్రం పరిధిలో క్యూ లైన్ లో ఉన్న వారికి వరుస క్రమంలో టోకెన్ నెంబర్లు అందించి వారిచే ఓటింగ్ జరిపించాలన్నారు. పోలింగ్ కు ఒక రోజు ముందుగానే ఈ నెల 26వ తేదీన ఉదయం ప్రిసైడింగ్ అధికారులు తమ బృందంతో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకోవాలని సూచించారు. పంపిణీ కేంద్రాల వద్ద అందించే పోలింగ్ సామాగ్రి, బ్యాలెట్ బాక్సులను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, చెక్ లిస్ట్ లో పొందుపర్చబడిన దానికి అనుగుణంగా మెటీరియల్ అంతా కేటాయించబడినదా లేదా అన్నది జాగ్రత్తగా సరిచూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ సామాగ్రిని పరిశీలించుకున్న మీదట తమ బృందంతో కలిసి అధికార యంత్రాంగం సమకూర్చిన వాహనంలోనే నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎంతో బాధ్యతాయుతంగా, జాగ్రత్తగా పోలింగ్ ప్రక్రియను జరిపించాలన్నారు. ఎట్టి పరిస్థితు ల్లోనూ ఏ చిన్న తప్పిదానికి కూడా తావు లేకుండా పూర్తి పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియ జరిగేలా

వివరాలు 2లో..

## మహాశివరాత్రికి రామప్పలో ఏర్పాట్లు పూర్తి..

- జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాలి.. - ములుగు జిల్లా కలెక్టర్ దివాకర



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేటలోని యునెస్కో గుర్తింపుపొందిన రామప్ప రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద మహాశివ రాత్రి పండుగను పురస్కరించుకొని అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర అన్నారు. సోమవారం సాయంత్రం శ్రీ రామప్ప రామలింగేశ్వర దేవాలయాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.

వివరాలు 2లో..

## ఏజెన్సీలో యదేచ్ఛగా మిర్చి దందా

- పెట్టుబడి పేరుతో రైతులను మోసం చేస్తున్న దళారులు
- లైసెన్సు లేకుండా మిర్చి కనుగోలు
- వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- మిర్చి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి
- బిఎస్పి ఆధ్వర్యంలో డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం





**వెంకటాపురం, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం మిర్చి రైతులకు మద్దతు ధర ఇప్పించాలని రైతులను మోసం చేస్తున్న దళారులపై కఠిన చర్యలు తీసుకోవాలని బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు సొల్లేటి గణేష్ చారి ఆధ్వర్యంలో సోమవారం డిప్యూటీ తహసిల్దార్ మహేందర్ కు, వ్యవసాయ శాఖ అధికారి ఏవో శ్రీ కన్యకు బీఎస్పీ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మండలంలోని అన్నదాతలు నమ్ముకున్న మిరపసాగు ఆశించినంత స్థాయిలో ఆశాజనకంగా లేదని, ఆది నుంచి పంటకు నల్లి, తామర పురుగు తెగుళ్లు ఆశించడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. రూ. లక్షల్లో పెట్టుబడి పెట్టినా సరైన దిగుబడులు రాలేదని, గుంటూరు, వరంగల్ మార్కెట్లలో క్వింటాకు అతి తక్కువ ధర పలుకుతుండడంతో రైతు చేతిలో చివరకు అప్పులే మిగిలిలా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మిర్చి రైతులు పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర లభించక రైతులు అధిక మొత్తంలో నష్టపోతున్నారని అన్నారు. వ్యాపారస్తులు రైతులకు పెట్టుబడి పెట్టి పంట చేతికి వచ్చాక తక్కువ ధరకు

వివరాలు 2లో..

## అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీని పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**రఘునాథపల్లి, ఫిబ్రవరి 24( ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్, రఘునాథపల్లి మండల వాస్తవ్యులు చీమలపాటి మహేందర్ జీ తల్లి చీమలపాటి రాధాబాయి ఇటీవల మరణించగా నేడు వారి దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మహేందర్ జీని, వారి కుటుంబ సభ్యులను పరమర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట జిల్లాగ్రంథాలయాల చైర్మన్ మారిజోడు రాంబాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా వైస్ చైర్మన్ లింగాల జగదీష్ చందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కర్ర శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి, ఫిబ్రవరి 24, ప్రజా జ్యోతి :** రాయపర్తి మండలం కొండూరు గ్రామం బీ.జే.పీ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్ రెడ్డి తండ్రి కర్ర ఆశీ రెడ్డి ఇటీవలే మరణించిన విషయం తెలుసుకొని నేడు వారి ఇంటికి వెళ్లి వారి చిత్ర పటానికి పూల మాల వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన. **రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు.** ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ కర్ర రవీందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రంగకుమార్ గౌడ్ ఎస్సార్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, రంగారెడ్డి గ్రామస్తులు తదితరులు,మండల, గ్రామ నాయకులు ఉన్నారు.

## మాజీ ఎంపీటీసీ చిర్ర ఉపేంద్ర కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎస్.ఆర్.ఆర్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి, ఫిబ్రవరి 24, ప్రజా జ్యోతి :**

రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు సోమవారంబాధిత కుటుంబాలకు అండగా ఎస్. అర్. అర్ఫౌండేషన్.రాయపర్తి మండలం కొండూరు గ్రామంలోతాజా మాజీ ఎంపీటీసీ చిర్ర ఉపేంద్ర చిన్న కుమారుడు చిర్ర నితిన్ ఇటీవల మరణించగా, సోమవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ఏస్. అర్. అర్. ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ పంపిణి చేసిన ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ సహాయన్ని వారి కుటుంబ సభ్యులకు అందించినరాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి, గజవెల్లి ప్రసాద్తాజా మాజీ సర్పంచ్ కర్ర రవీందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు దేశబోయిన ఉపేందర్, మాజీ ఉప సర్పంచ్ కొమ్ము రాజు,పార్టీ ముఖ్య నాయకులు సత్యనారాయణ రావు, పులి సోమయ్య గౌడ్, పెండ్లి వెంకన్న, ఎనబోతుల మల్లేష్, దేవేందర్,పూస కుమార్,షాహానాజ్ పాషా, మైను పాషా, పెండ్లి నరేష్, పెండ్లి అనిల్, ల్యాదల్లా ప్రశాంత్,కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వొద్దు



సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. నిర్లక్ష్యానికి తావిస్తూ, తప్పిదాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాల లోనికి సెల్ ఫోన్లు తీసుకెళ్లేందుకు అనుమతి లేదని స్పష్టం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ముందస్తుగానే పోలింగ్ విధుల గురించి పరిపూర్ణమైన అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ రోజు బ్యాలెట్ బాక్సులు తీసుకొని, పోలింగ్ ప్రక్రియ ముగిసిన మీదట వాటిని నల్గొండ లోని రిసెప్షన్ సెంటర్ లో అప్పగించాల్సిన బాధ్యత ప్రిసైడింగ్ అధికారులదేనని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులను పీ.ఓలు తమ పర్యవేక్షణలో తమ వెంటే ఉంచాలని జాగ్రత్తలు సూచించారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నియమావళి ప్రకారంగా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పక్కాగా విధులు నిర్వహించాల న్నారు. ఓటర్లు, అభ్యర్థుల ఏజెంట్లు వివిధ అంశాలపై సందేహాలను లేవనెత్తే అవకాశాలు ఉన్నందున వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత పి.ఓలదే అని అన్నారు. పోలింగ్ పూర్తయిన అనంతరం పక్కాగా రికార్డు బుక్కులలో వివరాలను పొందుపరుస్తూ నివేదిక తయారు చేయాలని సూచించారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, శిక్షణ తరగతుల్లో మాస్టర్ ట్రైనర్లను అడిగి నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు. ఈ సందర్భంగా పోలింగ్ డే సందర్భంగా పి.ఓ లు, ఏ.పీ.ఓలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిర్వర్తించాల్సిన బాధ్యతల గురించి మాస్టర్ ట్రైనర్ శ్రీనివాస్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి డిఆర్ఓ విజయలక్ష్మి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి, ట్రైనింగ్ నోడల్ అధికారి బాలకృష్ణ, సూపరిండెంట్ రంజిత్, ఎన్నికల శిక్షకులు, పిఓలు, ఏపీవోలు తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రికి రామప్పలో ఏర్పాట్లు పూర్తి..

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేటలోని యునెస్కో గుర్తింపుపొందిన రామప్ప రామలింగేశ్వరస్వామి ఆలయం వద్ద మహాశివ రాత్రి పండుగను పురస్కరించుకొని అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర అన్నారు. సోమవారం సాయంత్రం శ్రీ రామప్ప రామలింగేశ్వర దేవాలయాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈనెల 26 నుండి జరిగే రామప్ప జాతరను పురస్కరించుకొని ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడంతో పాటు చుట్టూ పరిసరాలు శుభ్రంగా ఉండే విధంగా ప్రత్యేక పారిశుద్ధ్య కార్మికులను ఏర్పాటు చేశామని తెలిపారు. నిరంతరం విద్యుత్ సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. మహాశివరాత్రి జాతరను పురస్కరించుకొని ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశామని,మూడు రోజులు 24 గంటలపాటు వైద్య సిబ్బంది వైద్య సేవలు అందిస్తారని అన్నారు. శివ రాత్రి జాగారం చేసే భక్తుల కోసం రామప్ప పరిసరాల్లో ప్రత్యేక ఎల్ఈడి స్క్రీన్లను ఏర్పాటు చేయడం జరిగిందని,సాయంత్రం 5 గంటల అనంతరం రామప్ప చెరువు కట్టపైకి ఎవరిని అనుమతించవద్దని పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులు రామప్ప జాతరను పురస్కరించుకొని సమన్వయంతో విజయ వంతం చేయాలని అన్నారు. రామప్ప జాతరకు వచ్చే భక్తులకోసం వాహనాల పార్కింగ్,మరుగుదొడ్ల ఏర్పాటుతోపాటు స్వచ్ఛ మైన మంచినీరు భక్తులకు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్



తెలిపారు. అనంతరం భక్తుల కోసం ఏర్పాటుచేసిన క్యూలైన్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు)ఎం. సంపత్ రావు,ఆర్డిఓ వెంకటేష్,డిఎస్పీ రవీందర్, రామప్ప దేవాలయం ఈఓ శ్రీనివాస్,డిఎంహెచ్ఓ గోపాల్ రావు,విద్యుత్ శాఖ, సంబంధిత శాఖలధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దళితుల భూములకు రక్షణ కల్పించాలి

**- బిఎస్పీ జిల్లా ఇన్ చార్జ్ తడికల శివకుమార్**

**వాజేడు, ఫిబ్రవరి 24, ప్రజాజ్యోతి:** దళితుల భూములకు ప్రభుత్వ రెవిన్యూ యంత్రాంగం రక్షణ కల్పించాలని బహుజన్ సమాజ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్ చార్జ్,భద్రాచలం నియోజకవర్గ అదనపు ఇన్ చార్జ్ తడికల శివకుమార్ అన్నారు. వాజేడు మండలంలోని పలు పార్టీ కార్యక్రమాలకు సోమవారం హాజరయ్యారు. వాజేడు వచ్చిన ఆయనకు అరుణాచలపురం దళితులు అరుణాచలపురం రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 21 లోగల 8.60 తమ భూమిని కొందరు ఆక్రమించేందుకు ప్రయత్నం చేస్తున్నారని అడిగితే మేం ఆదివాసులమని బెదిరిస్తున్నారని అందుకు రెవిన్యూ సర్వేయర్ మద్దతుగా నిలుస్తున్నాడని పిర్యాదు చేశారు. ఈ విషయమై సంఘటనా స్థలానికి స్వయంగా పార్టీ శ్రేణులతో కలిసి వెళ్లి పరిశీలించిన బిఎస్పీ జిల్లా ఇన్చార్జ్ సోమవారం పత్రికా ప్రకటన చేస్తూ తక్షణమే భాదిత దళిత కుటుంబ సభ్యుల వ్యవసాయ భూమికి రక్షణ కల్పించాలని కోరారు. ఆక్రమించేందుకు ప్రయత్నం చేసిన సదరు వ్యక్తులపై పోలీసులు కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 14, 16, 17, 21 ప్రాథమిక హక్కుల ప్రకారం, అసైండ్ మెంట్ ల్యాండ్ యాక్ట్ ప్రకారం దళితులకు అంటరానితనం నిర్మూలన



కొరకు కేటయించబడిన భూములను ప్రవేట్ వ్యక్తులకు అధికారులు ధారాదత్తం చేస్తుంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. దళితులైన సప్పిడి సమ్మయ్య, సప్పిడి రాంబాబు, కుమ్మరి సారమ్మ, సప్పిడి సాంభ శివరావు, సప్పిడి నాగరాజు అను వ్యక్తుల సాగులో ఉన్న సర్వే నంబర్ 21 విస్తీర్ణం 8.60 సెంట్లు గల సాగు భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నం చేసిన చిక్కుడు భుజంగంరావు అను వ్యక్తి ని, అందుకు సహకరించేలా వ్యవహరించిన సర్వేయర్ పై మండల తహసీల్దార్ విచారణ జరిపి తగు శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. లేని ఎడల బాదిత ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షుడు కొండా చరణ్, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు వాజేడు మండల ఇన్ చార్జ్ కుమ్మరి రాంబాబు, నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్ చార్జ్ జనగం కేశవ్ రావు, సప్పిడి సాంబశివరావు, రాంబాబు, బాబు, ఏసు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో యదేచ్ఛగా మిర్చి దందా

కొనుగోలు చేస్తున్నారని మండిపడ్డారు. మిర్చి కనుగోలు చేయడానికి ఎలాంటి లైసెన్సులను కలిగి లేరని,అదేవిధంగా కాటాకు గవర్నమెంట్ వేసిన సీలు లేదని తెలిపారు. గవర్నమెంట్ కు చెస్ రూపంలో చెల్లించవలసిన రుసుము కూడా చెల్లించకుండా మోసం చేస్తున్నారని అన్నారు. ఇతర రాష్ట్రాల నుండి వచ్చి చట్ట విరుద్ధమైన చర్యలకు పాల్పడుతూ రైతులకు పెట్టుబడి పేరుతో అధిక మొత్తంలో మోసం చేస్తూ మిర్చి వ్యాపార దందాను యదేచ్ఛగా కొనసాగిస్తున్నారని అన్నారు. రైతుల కష్టాన్ని దోచుకుంటున్న వ్యాపారస్తులపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బిఎస్పి మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలేపాక సూర్య కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్



**రాయపర్తి, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):**
రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు సోమవారంబాధిత కుటుంబాలకు అండగా ఫౌండేషన్.రాయపర్తి మండలం ఊకల్ గ్రామంలో సోమవారం బి .ఆర్ .ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పోలేపక సూరయ్య భార్య సుశీల ఇటీవల అనారోగ్యంతో మరణించగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ పంపిణి చేసినఎస్. అర్. అర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ సహాయన్ని వారి కుటుంబ సభ్యులకు ఇచ్చిన రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీరంగు కుమార్ గౌడ్, పాక్స్ చైర్మన్ కుందూరు రామ్ చంద్రా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఏస్. అర్. అర్. ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి,బి. ఆర్. ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కుందూరు యాదగిరి రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, సదా శ్రీనివాస్, కొమ్ము రాజు, గబ్బేట యాకయ్య, ఎల్లస్వామి, పోలేపక బిక్షపతి,పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి 10000 వేల రూపాయలు ఆర్థిక సహాయం



**రాయపర్తి, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):**
వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని కొత్త రాయపర్తి కాలనికి చెందిన దుబ్బరి రేణుక ఇటీవల అనారోగ్యంతో మరణించింది. రేణుక కూతురు రచన అనాథగా మిగలడంతో మండల కేంద్రంలోని ఎం. పీ. పీ. ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సతీష్ ఆధ్వర్యంలో ఉపాధ్యయుల బృందం 10,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని చిన్నారి రచనకు అందజేసి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గారే కృష్ణమూర్తి,ఉపాధ్యాయులు స్వాతి,శ్రీదేవి,లక్ష్మి,సహిస్త తఫీమ్,మురళీ,వివేక్ ,నరేష్,రాజేంద్ర ప్రసాద్, ఏవిఆర్ చార్యులు,యూత్ అధ్యక్షుడు గారే వెంకటస్వామి,గారే వెంకన్న,రమేష్,విష్ణు,మదు,వినయ్, సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి అండగా శ్రీ లక్ష్మీనరసింహ దత్త సేన సేవా ట్రస్ట్



**మంగపేట, ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి ):**
మంగపేట మండలం మల్లూరు గ్రామంలో ఇటీవల మరణించిన పాయం శీను ఆయన కుటుంబ పరిస్థితి చూసి ఆ పేదరికాన్ని గమనించి పాయం శీను దశ దిన కర్మలకు శ్రీ లక్ష్మీనరసింహ దత్త సేన సేవా ట్రస్ట్ చైర్మన్ ఈశ్వర్ చంద్ శర్మ ఆదేశాల మేరకు ట్రస్ట్ మండల అధ్యక్షులు నూతుల కంటి ఈశ్వర్ చంద్ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యం 5 కేజీల నూనె అందించడం జరిగింది. మృతుడి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ పేదలు కష్టమంటే ఆదుకునే మనసున్న మనిషి ఏడునూతుల ఈశ్వర్ చంద్ శర్మ వారు మా పరిస్థితిని తెలుసుకొని ఈ సహాయాన్ని అందించినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు కోటి, మురళి, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నగరేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి వేడుకలకు ఏర్పాట్లు

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):**
ములుగు జిల్లా కేంద్రంలోని నగరేశ్వరస్వామి ఆలయంలో మహాశివ రాత్రి జాగరణ ఉత్సవాల కరపత్రాన్ని ఆలయ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. సోమవారం ఆలయ కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా అధ్యక్షుడు సిరికొండ బలరాం హాజరై మాట్లాడారు. ఈనెల 26 శ్రావణ నక్షత్రాన ములుగు లోని శ్రీనగేశ్వర స్వామి దేవాలయంలో మహాశివ రాత్రి జాగరణ ఉత్సవాలు ఆలయ కమిటి ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. శివరాత్రి పండుగ పురస్కరించుకొని శివాలయంలో ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. శివరాత్రి రోజున భక్తులు నిద్రాహారాలు మాని ఆ పరమశివుని భక్తి ప్రవర్తులచే పూజిస్తారని. ఆలయానికి వచ్చే భక్తులకు అన్నిరకాల ఏర్పాట్లను చేస్తున్నట్లు తెలిపారు. శివాలయంలో ఉదయం 5 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరమ శివుడికి అభిషేకములు, సాయంత్రం ఏడు గంటల నుండి శివపార్వతుల కళ్యాణం,రాత్రి 10 గంటల నుండి ఉదయం 5 గంటల వరకు భజన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. జాగరణ చేసే భక్తులకు రాత్రి సమయాలలో ఆలయ ప్రాంగణంలో పెండ్యాల జయశ్రీ గారి శిష్య బృందం హనుమకొండ వారిచే కూచిపూడి భరతనాట్య ప్రదర్శన, పొన్నం రాణా ప్రతాప్ భాగ్యనగర్ గారిచే బీట్ బాక్సింగ్ అనుకరణ, శివ రోహిత్ భాగ్యనగర్ గారిచే మిమిక్రీ ప్రదర్శన



ప్రత్యేకంగా ఏర్పాటు చేయునట్లు తెలిపారు. మహాశివారాత్రి రోజన భక్తులు అదిక సంఖ్యలో పాల్గొని ఆ శివయ్య కృపకు పాత్రులు కావాలని కోరారు. ఆలయ కమిటి సభ్యులు గాదం కుమార్, కొత్తపెల్లి బాబు రావు,గంగిశెట్టి రాజ్ కుమార్ నేరెళ్ల శంకర్,దూడబోయిన రవి,ఓం ప్రకా ష్,భూక్య జవహార్ లాల్, కృష్ణాకర్ రావు,రవి రెడ్డి,బల్గూరి నవీన్,సల్పాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడ మండలంలో కరెంట్ సమస్య లేదు. బి.ఆర్.ఎస్ చేస్తున్న ఆరోపణలు నిరాధారణమైనవి



**కొత్తగూడ ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):**
కొత్తగూడ మండలంలోభూగర్భ జలాలు అడుగంటిపోయినాయి గతంలో కంటే ఎక్కువగా వ్యవసాయ బోరు వేసినారు పెద్ద మొత్తంలో వ్యవసాయ రంగం కూడా పెరిగింది నాణ్యమైన విద్యుత్తు రోజు 22 గంటల ఉచిత విద్యుత్తు ను అందిస్తున్నాము .కావాలనే టీఆర్ఎస్ పార్టీ కొందరు నాయకులు కావాలని మంత్రి డాక్టర్ సీతక్క వారు చేస్తున్న అభివృద్ధి పనులపై బురదజల్లే ప్రయత్నంలో భాగంగా ఇలాంటి చిల్లర పనులు చేస్తున్నారు కొత్తగూడ గంగారం ఉమ్మడి మండలాల ప్రజలకు వ్యవసాయ రంగంలో ప్రధానంగా రెండు పంటలు పొందా లని విద్యుత్ సౌకర్యం నిరంతరం ఉండాలని బత్తలపల్లి , కోమట్ల గూడెం, కామారంలో విద్యుత్ నూతన సబ్ స్టేషన్ లో ఏర్పాటు కోసం మరియు 133/33 కేవి మడగూడెంలో నూతనంగా సబ్ స్టేషన్ మంజూరు కోసం ప్రయత్నం చేస్తున్నారు ఏడాదిలోనే ఏజెన్సీ ప్రాంతమైన కొత్తగూడ గంగారం ఉమ్మడి మండలాలకు వెనుకబడిన ప్రాంతాలుగా గుర్తించి తక్కువ సమయంలోనే గిరిజనులకు మరియు గిరిజన నేతరుల అభివృద్ధి దృష్టి పెట్టుకొని రెండు ప్రాంతాలను సస్యశ్యామ లంగా ఉండుట కోసం రహదారులన్నీ పూర్తిస్థాయిలో అభివృద్ధి బాటలో ఉండాలని కంకణ బద్ధులై వందల కోట్ల నిధులు తెచ్చి ఈ ప్రాంతాలకు నిస్వార్థంగా నిధులు తెచ్చిన ఘనత డాక్టర్ మంత్ర సీతక్క గారికి దక్కుతుంది అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య అన్నారు ఈ కార్యక్రమం లో జిల్లా, మండల నాయకులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం

**దామెర, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):**



హనుమకొండ జిల్లా దామెర మండలం ఊరుగొండలోని శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమ య్యా యి. సోమవారం ఉదయం మహాగణపతి పూజ రుద్రాభి షేకము శ్రీ లక్ష్మి గణపతి సత నవగ్రహ మహా మృత్యుంజయ హెూమము అనంతరం శ్రీ శివపార్వతుల కళ్యాణ మహెూత్సవం వేద పండితుల మంత్రి భక్తుల జయ జయ నిర్వహించడం జరిగింది. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మాజీ సర్పంచ్ గోగుల సత్య నారాయణ రెడ్డి , గోగులా రాజిరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ బొల్లు రాజిరెడ్డి దంపతులు పట్టు వస్త్రాలను సమర్పించారు. కాగా ఈ పూజా కార్యక్రమాల్లో ఆలయ అర్చకులు, రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ విజయ చందర్ రెడ్డి, ఎంపీడీవో గజ్జల విమల ఏపీవో శారద మండల వ్యవసాయ అధికారి రాకేష్ , ఏఈఓ అరుణ్, ప్రముఖ వైద్యులు డాక్టర్ ఖాళి ప్రసాద్ రావు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు గురజాల శ్రీరామ్ రెడ్డి మండల అధ్యక్షుడు వేల్పుల రాజకుమార్, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు గణితోత్సవం పఠనోత్సవం, లిఖితోత్సవం లో పోటీలు

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):**
విద్యార్థులకు గణితోత్సవం, పఠనోత్సవం, లిఖితోత్సవం లో పోటీలు నిర్వహించారు. స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని ప్రైమరీ పాఠశాలల విద్యార్థు లకి గణితోత్సవం, పఠనోత్సవం, లిఖితోత్సవం, అంశాల పై పోటీలు నిర్వహించి అందులో గెలుపొదిన విద్యార్థులకి ఎంఈఓ సునీత రాణి , సర్టిఫికెట్ ప్రైజ్ లు ఇవ్వడం జరిగింది . స్కూ ల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పి. రవి ప్రకాష్ రావు, స్కూల్ కాంప్లెక్స్ అసిస్టెంట్ సెక్రటరీ పి. రాజేందర్ రెడ్డి రిసోర్స్ పర్సన్స్ పి. శారాధ .సదా నందర పాఠశాలల ప్రధానోపాధ్యా యులు ఉపాధ్యాయులు,సి అర్ పి ఎం. హిమసాగర్ పాల్గొన్నారు.



## కోటగుళ్ళ ఆలయానికి నూనె వితరణ



**గణపురం ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):**
కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ దేవాలయానికి గణపురం మండల కేంద్రానికి చెందిన నారగాని కవిత రవీందర్ గౌడ్ దంపతులు సోమవారం పర్వదినం సందర్భంగా నూనె క్యాన్ ను అందజేశారు. ఈ సందర్భంగా స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు ఆలయానికి నూనె క్యాన్ అందజేసిన రవీందర్ కవిత దంపతులకు కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. 22

## మాధవరావుపల్లిలో ఘనంగా గ్రామదేవతల తిరుగువారం

**- పూజలు నిర్వహించిన ఎస్ఐ**



**గణపురంఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):**
మండలంలోని మాధవరావుపల్లి కాలనీలో గ్రామ దేవతల తిరుగువార కార్యక్రమాన్ని శుక్రవారం కాలనీ వాసులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపురం ఎస్ఐ రేఖ అశోక్ గ్రామదేవతల వద్ద పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు గోవర్ధన వెంకటాచార్యులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి కాలనీ వాసులకు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు దుగ్యాల లక్ష్మణ్ రావు ప్రభాకర్ రెడ్డి చెవ్వ రాజు జిట్టబోయిన సదయ్య చిత్తారి అశోక్, నార్లాపురం శ్రీనివాస్ తదితర గ్రామ పెద్దలు కాలనీవాసులు పాల్గొన్నారు.

# సుందర్ రాజు యాదవ్ ను గెలిపిద్దాం..బీసీ ల ఆశయాలను సాధిద్దాం

**-మెపా రాష్ట్ర కార్యదర్శి సింగారపు రామకృష్ణ ముదిరాజ్**

**మరిపెడ, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):**
నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ వాదాన్ని బలపరిచి సుందర్ రాజ్ యాదవ్ గెలుపు కోసం కృషి చేద్దాం అని ఎంవిపిఏ (మెపా) -ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సింగారపు రామకృష్ణ ముదిరాజ్ అన్నారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రం లో సింగారపు రామకృష్ణ ఆధ్వర్యంలో పలువురు ఉపాధ్యాయులను కలిసి బీసీ బిడ్డ విద్యావేత్త తెలంగాణ వాది సుందర్ రాజు యాదవ్ కు మొదటి ప్రాధాన్యత ఓటు, సీరియల్ నంబర్ 19 లో వేసి గెలిపించాలని కోరారు. అనంతరం మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు చిరుత వెంకటేశ్వర్లు ముదిరాజ్ మాట్లాడుతూ మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులను కలిసి ముమ్మర ప్రచారాన్ని చేసినట్లు,సుందర్ రాజు యాదవ్ గెలుపే బీసీల గెలుపు అని,చట్టసభల్లో బీసీల ప్రాధాన్యత అవసరమనీ,బీసీ వాదాన్ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా మెపా అధ్యక్షులు దుండి అశోక్, ప్రధాన కార్యదర్శి జెట్టి యాకయ్య, మహేష్ రమేష్,ప్రశాంత్, శ్యామ్ లతో పాటు పలు ప్రైవేట్, స్కూల్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఆర్బిట్ విద్యార్థుల ప్రతిభ అద్భుతం

**హసన్ పర్తి, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):**
చుక్కా రామయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన 15వ సైన్స్ టాలెంట్ సర్చ్ ఎగ్జామినేషన్ 2024-25 లో ఆర్బిట్ ఇ టెక్నో పాఠశాల విద్యార్థులు తమ అత్యుత్తమ ప్రతిభతో ఉత్తమ ర్యాంకులు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్,కరస్పాండెంట్ చిట్టి రెడ్డి భగవాన్ రెడ్డి తెలిపారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులలో 6వ తరగతికి చెందిన ఎం. పవన్ స్టేట్ లెవెల్ మొదటి ర్యాంకు, 10వ తరగతికి చెందిన టి. సంజన రెడ్డి స్టేట్ లెవెల్ రెండవ ర్యాంకు, 9వతరగతికి చెందిన కె అశ్విత్ రెడ్డి. స్టేట్ లెవెల్ మూడవ ర్యాంకు, 6వ తరగతికి చెందిన జి. రేవంత్. నాలుగవ రాంక్ , 8వ తరగతికి చెందిన .జి. నాగ శివాని ఐదవ ర్యాంకు, 10వ తరగతికి చెందిన పి. నిహారిక ఐదవ ర్యాంకు 5వ తరగతికి చెందిన టి . ఆర్ .సుచిత ఎనిమిదవ ర్యాంకు, 7వ తరగతికి చెందిన కె.అజయ్ కుమార్ కు తొమ్మిదవ ర్యాంకు 8వ తరగతికి చెందిన ఎం సహస్ర తొమ్మిదవ ర్యాంకులు సాధించినట్లు చెప్పారు. ఈనెల ఫిబ్రవరి 23వ తేదీన ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జరిగిన సి ఎల్ బి బహుమతుల ప్రధానోత్సవం లో ప్రొఫెసర్ శ్రీ ఆర్కే మిశ్రా (ఫార్మర్ డైరెక్టరగారు ఎస్ కళ్యాణ్ దత్ లెక్చరర్ ఇన్ ఫిజిక్స్), ఎస్. చరణ్ కౌశిక్ యాదవ్ (జనరల్ సెక్రెటరీ, ఏఐసిసి) వై.ఎస్ శర్మ(డైరెక్టర్ జి . ఈ . ఐ) ప్రొఫెసర్ విజయలక్ష్మి (శివ శివాని ఇంటర్నేషనల్ కాలేజ్ ఆఫ్ బిజినెస్) డాక్టర్ శ్యాం ప్రసాద్ (స్పీకర్), యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ల చేతుల మీదుగా ఒకటవ ర్యాంకు సాధించిన ఎం .పవన్ (ఆరవ తరగతి) రూ. 5116/-, రెండవ ర్యాంకు సాధించిన టి .సంజన (పదవ తరగతి)రూ. 3116/-,మూడవ ర్యాంకు సాధించిన కె. అశ్విత్ రెడ్డి(9వ తరగతి)వారికి రూ. 2116/-లతో పాటు మెమొంటో, సర్టిఫికెట్లు, మిగిలిన విద్యార్థులకు కూడా మెమెంటోలతో పాటు సర్టిఫికెట్లు బహుమతిగా ఇచ్చారన్నారు. స్టేట్ లెవెల్ ర్యాంకులు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్,కరస్పాండెంట్ చిట్టిరెడ్డి భగవాన్ రెడ్డి, పాఠశాల డైరెక్టర్ హారిక రెడ్డి అభినందించారు.





# దాతృత్వ గుణం అలవర్చుకోవాలి

**-ఎంఈఓ తేజావత్ వెంకటేశ్వరరావు**



**వాజేడు,ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):**
సమాజంలో ప్రతి వ్యక్తి దాతృత్వ గుణాన్ని అలవర్చుకోవాలని వాజేడు మండల విద్యాధికారి తేజావత్ వెంకటేశ్వరరావు అన్నారు. వాజేడు మండలంలోని అరుణాచలంపురం గ్రామానికి చెందిన కీర్తిశేషులు బోదెబోయిన సుబ్బయ్య ఆరవ వర్ధంతి సందర్భంగా సుబ్బయ్య కుమారుడైన పరమేశ్వరరావు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తూ తన తండ్రి స్మారకార్థం పాఠశాల విద్యార్థులకు విందు భోజనాన్ని ఏర్పాటు చేసి, సుబ్బయ్య జ్ఞాపకార్థం పాఠశాలలోని విద్యార్థులందరికీ ప్లేట్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ తేజావత్ వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ సమాజంలోని వ్యక్తులు పరమేశ్వరరావును ఆదర్శంగా తీసుకొని దాతృత్వ గుణాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సిఆర్పిలు, ఉపాధ్యాయులు పోరిక స్వరూప్ సింగ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సాయమ్మ, మడకం భీమయ్య, ఉపాధ్యాయులు కౌసల్య, చంద్రలీల, మంగ, ఈశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# సి ఈ ఐ ఆర్ టెక్నాలజీ ద్వారా పోగొట్టుకున్న సెల్ ఫోన్ అందజేత

**-ఎస్ ఐ ఏ ప్రవీణ్ కుమార్**

**ఎల్కతుర్తి ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):**
ఎల్కతుర్తి మండలం గత కొన్ని రోజుల క్రితం 13.12.2024 తారీకున సెల్ ఫోన్ పోగొట్టుకున్న కేశవాపూర్ గ్రామానికి చెందిన కాస్పద నాగమణి బాధితురాలి ఒప్పో సెల్ ఫోన్ దాని విలువ 15000/-వేల రూపాయలు ఉంటుందని పిర్యాదు ఇవ్వగా పోలీసులు తెలిపిన వివరాల మేరకు సి ఈ ఐ ఆర్ టెక్నాలజీ ద్వారా ఉపయోగించి బాధితురాలి సెల్ ఫోన్ ని ట్రేస్ చేసి సోమవారం రోజున ఎస్సై ప్రవీణ్ కుమార్ పి ఎస్ ఐ. గోవర్ధన్ మరియు కె స్వరూప ఉమెన్ కానిస్టేబుల్ సి ఈ ఐ ఆర్ ఆపరేటర్ బాధితురాలికి సెల్ ఫోన్ అందజేయడం జరిగింది.




నాగమణి మాట్లాడుతూ. పోగొట్టుకున్న సెల్ ఫోన్ సి ఈ ఐ ఆర్ టెక్నాలజీ ద్వారా సెల్ ఫోన్ తిరిగి అప్పగించినందుకు ఎస్సై ఏ ప్రవీణ్ కుమార్ కు మరియు కానిస్టేబుల్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎంఎల్సీ ఎన్నికల్లో జేఏసీ మద్దతు కాంగ్రెస్కే

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):**
...కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి జేఏసీ మద్దతు ప్రకటించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కుల గణన చేయడమే కాకుండా స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటించడం ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పడం ఒక గొప్ప పరిణామమని అందుకు జేఏసీ హుస్నాబాద్ నియోజకవర్గ హర్షం వ్యక్తం చేస్తూ కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నరేందర్ రెడ్డి కి మద్దతు తెలుపుతున్నట్లు జేఏసీ భీమదేవరపల్లి మండల శాఖ అధ్యక్షులు దేగల సారయ్య ప్రకటిం చారు. సోమవారం పత్రిక సమావేశం విశ్వశాంతి పాఠశాల ముల్కనూరులో నిర్వహించినారు. మంత్రి పొన్నం ప్రభాకర్ జేఏసీ మద్దతు కోరడం వల్ల ఈ నియోజకవర్గ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని జేఏసీ సంపూర్ణ మద్దతు తెలుపుతూ పట్టభద్రులైన ఓటర్లకు విజ్ఞప్తి చేస్తూ నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించగలరని కోరుతున్నాము అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పోలీసు, ఉపాధ్యాయ ,జూనియర్ లెక్చరర్లు ,గురుకుల పాఠశాలల్లో లెక్చరర్లు ,వైద్య శాఖలో నర్సుల ఉద్యోగాలు అనేకంగా నియామకం చేపట్టడం జరిగింది ,జాబు క్యాలెండర్ ప్రకటించినందున ఓటర్లు కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేయవలసిందిగా కోరుతున్నాము. జేఏసీ నియోజకవర్గ ఇన్చార్జ్ కవ్వ లక్ష్మారెడ్డి, డాక్టర్ యెదులాపురం తిరుపతి,సిపిఐ జిల్లా నాయకులు ఆదరి శ్రీనివాస్, చెప్పాల ప్రకాష్, ఉప్పుల కుమారస్వామి, ఉమామహేశ్వర్, రామచంద్రారెడ్డి, పాల్గొన్నారు.



# శివ పార్వతుల కల్యాణ మహోత్సవంలో 'పగడాల'



**దామెర, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):**
దామెర మండలం ఊరుగొండ గ్రామంలోని శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారి కళ్యాణ మహోత్సవంలో బిజెపి పరకాల నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ పాల్గొన్నారు. సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. మహాగణపతి పూజ రుద్రాభిషేకము శ్రీ లక్ష్మి గణపతి సత నవగ్రహ మహా మృత్యుంజయ హోమము అనంతరం శ్రీ శివపార్వతుల కళ్యాణ మహోత్సవం వేద పండితుల మంత్ర భక్తుల జయ జయ నిర్వహించడం జరిగింది. హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు గురిజాల శ్రీరామ్ రెడ్డి, మండల అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్, శక్తి కేంద్ర ఇన్చార్జ్ గండు పరశురాం, బూత్ అధ్యక్షులు రవీందర్, శివ, విగ్నేష్, గడ్డం కార్తీక్, గడ్డం వేణు కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ఆత్మకూర్ లో 62కిలోల గంజాయి పట్టివేత



**ఆత్మకూరు, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):**
హనుమకొండ జిల్లా ఆత్మకూర్ మండలంలో 62కిలోల గంజాయి పట్టుకున్నారు. సోమవారం అక్రమంగా ఒడిషా నుండి సూరత్ కు తరలిస్తున్న ముగ్గురు గంజాయి స్మగ్లర్ల ను అరెస్ట్ చేసిన ఆత్మకూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. వీరి నుండి 31లక్షల విలువైన సుమారు 62కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిలో ముగ్గురు ఒడిషా రాష్ట్రనికి చెందిన వారిగా గుర్తించడం జరిగింది. ప్రస్తుతం మరో నిందితుడు పరారీ లో ఉన్నట్లు ఆత్మకూర్ ఇన్స్ స్పెక్టర్ సంతోష్ వెల్లడించారు. పోలీసులు అరెస్ట్ చేసినవారిలో ఒరిస్సా కు చెందిన కాన్ను జానూ, అలోక్ ప్రధన్, మంగు ప్రధన్ ఉన్నారు.

# బిఆర్ఎస్ నాయకునికి చల్లా పరామర్శ



**దామెర, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):**
కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం దామెర మండలం ఒగ్లాపూర్ గ్రామ బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు కిన్నెర రమేష్‌ను పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్యకర్తలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎలక్షన్ బూత్ లను సందర్శించిన ఈస్ట్ జోన్ డిసిపి

**పరకాల,ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):**
సోమవారం రోజు ఈస్ట్ డిసిపి రవీందర్ ఈనెల 27వ తేదీన జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన పరకాల బూత్ నెంబర్ 27, నడికూడ బూత్ నెంబర్ 29 లను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిపి తో పాటుగా, పరకాల, నడికూడ తాహసిల్దార్లు విజయలక్ష్మి, నాగరాజు, పరకాల సిఐ క్రాంతి కుమార్ పాల్గొనడం జరిగింది.



## శివ కల్యాణానికి ముస్తాబయినా ధర్మారావుపేట ఉమామహేశ్వర దేవాలయం





**గణపురం ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):**
గణపురం మండలంలోని ధర్మారావుపేట గ్రామం శ్రీ ఉమామహేశ్వర దేవాలయం కొత్త రంగులతో శివ కళ్యాణ మహోత్సవానికి సిద్ధంగా ఉందని ఉమా మహేశ్వర సేవ సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ తెలిపారు 26 02 2025 బుధవారం ప్రధానార్చకులు శ్రీ లంకా రాజేశ్వరరావు శర్మ గారు ఉదయము 6 గంటలకు గణపతి పూజతో ప్రారంభమై స్వామివారికి అభిషేకాలు అర్చనలు సాయంకాలం 6 గంటలకు విగ్రహ దాతలు పూజారి చంద్రకళ స్వామి దంపతులతో గ్రామ భక్తుల సామూహిక కళ్యాణ మహోత్సవం జరుపుతారు రాత్రి పది గంటలకు రుద్రభిషేకం రాత్రి 12 గంటల తర్వాత మహాన్యాసంతో కార్యక్రమాలు జరుగుతాయి కావున ఈ యొక్క కార్యక్రమాలకు పరిసర ప్రాంతా గ్రామపంచాయతీలు నగరంపల్లి బసవరాజు పల్లి గొల్లపల్లి పరశురాంపల్లి వెంకటేశ్వర్ల పల్లి గ్రామాల భక్తజనులు శివ కళ్యాణ మహోత్సవానికి అధిక సంఖ్యలో వచ్చి స్వామి వారి కల్యాణ మహోత్సవంలో పాల్గొని తరింపగలరని కోరుచున్నాము.

## వెంకటాపూర్ సెక్షన్ స్టాప్ కు సేఫ్టీ జాకెట్ హెల్మెట్ టూల్ కిట్స్ అందజేత



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):**
ములుగు జిల్లా వెంకటాపూర్ మండల విద్యుత్ శాఖలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా రామప్ప మహాశివరాత్రి విధుల సందర్భంగా వెంకటాపూర్ సెక్షన్ స్టాఫ్ కు అందరికీ సేఫ్టీ జాకెట్ హెల్మెట్,టూల్ కిట్స్ ను విద్యుత్ శాఖ ములుగు డిఈ(ఆపరేషన్)పులుసం నాగేశ్వర్ రావు సోమవారం అందజేశారు. ఈసందర్భంగా డిఈ నాగేశ్వర రావు మాట్లాడారు.సమ్మర్ లో విద్యుత్ వినియోగం పెరిగే లోడుకనుగుణంగా ఓవర్ లోడ్ సమస్య రాకుండా అంతరాయంలేని విద్యుత్ ను వినియోగదారులకు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ములుగు ఏడిఈ వేణుగోపాల్, వెంకటాపూర్ ఏఈ రమేష్, సబ్ ఇంజనీర్ సాంబరాజు, లైన్ ఇన్స్పెక్టర్ రమేష్,లైన్ మెన్ రాజేష్,సిబ్బందిపాల్గొన్నారు.

## రోడ్డు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచన



**హసన్ పర్తి, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):**
వర్దన్నపేట శాసనసభ్యులు నాగరాజు ఆదేశాల మేరకు హసన్ పర్తి మండలం నాగారం మరియు సీతానాగారం గ్రామాలలో ఇటీవల మంజూరైన సీసీ రోడ్డు పనులను సందర్శించి,పూర్తిగా నాణ్యతా ప్రమాణాలు పాటించి సీసీ రోడ్డులు వెయ్యాలని ఎక్కడ అలసత్వం వహించకుండా పనులు పూర్తి చెయ్యాలని కాంట్రాక్టర్ కు పలు సూచనలు చేసిన ప్రభుత్వ అధికారులు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోరెడ్డి. మహేందర్ రెడ్డి,గ్రామ అధ్యక్షులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి సరోత్తమ్ రెడ్డిని గెలిపించండి

**-బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ జీ.కే.రాంబాబు**



**సంగెం,ఫిబ్రవరి24(ప్రజాజ్యోతి):**
టీచర్స్ ఎమ్మెల్సి ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి సరోత్తమ్ రెడ్డిని అధిక మెజార్టీ తో గెలిపించాలని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గట్టికొప్పుల రాంబాబు అన్నారు. సోమ వారం రోజున 16వ డివిజన్ ప్రచారంలో బీజేపీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసి గెలిపించాలని కోరారు జిల్లా కౌన్సిల్ మెంబెర్ గోదాసి అశ్విని కు మార్,డివిజన్ అధ్యక్షులు జాలిగాపు ప్రసన్న రాంప్రసాద్, పాల్గొన్నారు.

# ప్రోబెల్ మోడల్ హైస్కూల్లో ఆర్ట్స్ క్రాఫ్ట్స్ మడ్ డే వేడుకలు

**గణపురం ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):**
ప్రొబెల్ మోడల్ హైస్కూల్లో ఆర్ట్స్, క్రాఫ్ట్ అండ్ మడ్ డే కార్యక్రమం జరుపుకోవడం జరిగింది.నర్సరీ 1, 2 క్లాస్ స్టూడెంట్స్ ఈ కార్యక్రమంలో పాల్గొని హార్ట్,క్రాఫ్ట్ అండ్ మడ్ గురించి రకరకాల పూలు ,పండ్లు, ప్రకృతి, జంతువులు మొదలగు వాటిని ఆర్ట్స్ వేయడం జరిగింది. అలాగే మట్టితో వివిధ రకాల పాత్రలు దేవుడి బొమ్మలు రకరకాల వస్తువులు, ఇతర బొమ్మలను తయారు చేయడం జరిగింది .విద్యార్థిని విద్యార్థులు చాలా ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్ కృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న కళల్ని నైపుణ్యాన్ని వెలికి తీసి వాళ్లలో ఉన్న ప్రతిభను ప్రోత్సహించడం ద్వారా వారు నైపుణ్యాన్ని ప్రతిభ పొందుతారని ఇలాంటి కృత్యాలు చేయడం వల్ల విద్యార్థుల లో దాగి ఉన్న కలల్ని బయటికి తీయొచ్చు అని వారి భవిష్యత్తు బంగారు భవిష్యత్తుగా మారుతుందని పాఠశాలలో అనేక రకాల కార్యక్రమాల్ని నిర్వహించి పిల్లల్లో అద్భుతమైన భవిష్యత్తును కలిగే విధంగా విద్యార్థుల్ని తీర్చి దిద్దడం కోసం రకరకాల ప్రయోగాలతో ,పద్ధతులతో విద్యార్థులకు కలల్ని ప్రయోగాత్మకంగా నేర్పించడం వారి భవిష్యత్తుని తీర్చిదిద్దడం జరుగుతుందని ప్రిన్సిపాల్ పిల్లల్ని కొనియాడారు ఈ కార్యక్రమంలో



టీచర్స్ చిన్నపిల్లలకు నర్సరీ ,ఎల్కేజీ ,యూకేజీ పిల్లలకు నైపుణ్యాలు పొందుటకు సహకరించి ఆర్ట్స్ ,క్రాఫ్ట్ నేర్పించడం చేయడం జరిగింది.

## శివరాత్రి ఏర్పాట్లు పరిశీలించిన కాజీపేట ఏసిపి తిరుమల్



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):**
శివరాత్రి పురస్కరించుకొని శివాలయాలను సందర్శించిన కాజీపేట ఏసీపీ తిరుమల్.మహా శివరాత్రి వేడుకల నేపథ్యంలో కాజిపేట ఏసీపీ తిరుమల్ సోమవారం భీమదేవరపల్లి మండలంలోని శివాలయాలు సందర్శించారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కొత్తకొండ వీరభద్ర స్వామి దేవాలయం,ముత్తారంలోని పురాతన ఆలయ నిర్వహకులతో మాట్లాడారు. మహా శివరాత్రి రోజు ఆలయంలో జరిగే కార్యక్రమాలు అడిగి తెలుసుకున్నారు. దేవాలయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనను జరగకుండా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.ఏసీపీ వెంట ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, ముల్కనూర్ ఎస్ఐ సాయిబాబు, ఆలయ నిర్వాహకులు ఉన్నారు.

## జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**- టిడబ్ల్యుజేఎఫ్ నేషనల్ కౌన్సిల్ సభ్యుడు పిట్టల మధుసూదన్**

**- టిడబ్ల్యుజేఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు నిరసన**




**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):**
జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టిడబ్ల్యు జేఎఫ్ నేషనల్ కౌన్సిల్ సభ్యుడు పిట్టల మధు సూదన్ డిమాండ్ చేశారు. సోమవారం ములుగు జిల్లా కేంద్రంలో టిడబ్ల్యుజేఎఫ్ రాష్ట్రశాఖ పిలుపుమేరకు జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం ఏఓ అల్లం రాజకుమార్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మధుసూదన్ మాట్లాడుతూ ..ప్రభుత్వానికి ప్రజలకువారధిగా నిలబడే పాత్రికేయుల పరిస్థితి రాష్ట్రంలో దారుణంగా తయారైందన్నారు.ప్రతి నిత్యం అనేక రకాల ఒడిదుడుకుల మధ్య వృత్తి బాధ్యతలను పాత్రికేయులు సాహసోపేతంగా నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రభుత్వాలు అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరి కారణంగా పాత్రికేయుల సమస్యలు అపరిష్కృతంగా ఉండిపోతున్నాయన్నారు. ఇచ్చిన హామీలను సైతం నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ దాటవేత ధోరణిని పాలకులు అవలంబిస్తున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వాలు హామీ ఇచ్చిన అంశాలను వెంటనే పరిగణలోకి తీసుకొని అమలు పరచాలని నిరసన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.ఇళ్ల స్థలాల విషయంలో సర్కారు ప్రత్యేక చొరవ చూపాలని సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో సర్కారు రివ్యూ పిటిషన్ దాఖలు చేసి జర్నలిస్టుల కనుకూలంగా తీర్పు వచ్చేలా చర్యలు తీసుకోవాలి లేకపోతే కొత్త విధానం ద్వారా పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా జర్నలిస్టులకు ఆరోగ్య భీమా పథకాన్ని ప్రవేశపెట్టి అమలు పరచాలన్నారు.కార్పొరేట్ ఆసుపత్రుల్లో కూడా వైద్యం అందేవిధంగా చర్యలు చేపడుతూ కాంట్రిబ్యూషన్ ను ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు.నూతన అక్రిడేషన్ కార్డులు ఇవ్వడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఇప్పటికే రెండుపర్యాయాలు వాయిదా వేయడం జరిగిందని,అర్హులైన జర్నలిస్టులందరికీ నూతన అక్రిటేషన్ కార్డులు ఇవ్వాలని టిడబ్ల్యుజేఎఫ్ తరపున కోరుతున్నామని అన్నారు.పక్క రాష్ట్రాల మాదిరిగానే జర్నలిస్టులకు ప్రభుత్వ పెన్షన్ వర్తించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.జర్నలిస్టులపై దాడులను అరికడుతూ ప్రత్యేక చట్టాన్ని రూపొందించాలని సూచించారు.మహిళా జర్నలిస్టులకు రాత్రివేళ ఆఫీసు నుండి ఇంటికి ప్రయాణించేందుకు అవసరమైన ప్రయాణ ఏర్పాట్లను ప్రభుత్వం ఏర్పరచాలని అన్నారు. పలుచోట్ల జర్నలిస్టులకు ఇచ్చిన ఇళ్ల స్థలాలపై నాయకులు కోర్టుకు వెళ్లడం జరిగిందని జర్నలిస్టులకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం ముందుకు వచ్చి ఉన్న స్థలాలు అందేవిధంగా చర్యలు చేపటాలని కోరారు. టియుడబ్ల్యుజే (ఐజే యు) జిల్లా అద్యక్షుడు ఎండి షఫీ, నాయకుడు జాలిగపు కిరణ్, గిరిజన జర్నలిస్టు యూనియన్ నాయకుడు భూక్య సునీల్ మద్దతు పలికారు. టిడబ్ల్యుజేఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నర్రా రఘు వీర్,సామ బుచ్చిరెడ్డి,జిల్లా నాయకులు ఆవులవెంకన్న, ఎండి రఫీ,గజ్జి రాజేష్,నాగపురి హరినాథ్ గౌడ్,గాదే సుమన్,ఓరుగంటి బిక్షపతి, దొంగరి రాజేందర్,పిట్టల శివ తేజ ఉన్నారు.

## శివ పార్వతుల కల్యాణ మహోత్సవంలో 'విజయచందర్ రెడ్డి'



**దామెర, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):**
దామెర మండలం ఊరుగొండ గ్రామంలోని శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారి కళ్యాణ మహోత్సవంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి పాల్గొన్నారు. సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. మహాగణపతి పూజ రుద్రాభిషేకము శ్రీ లక్ష్మి గణపతి సత నవగ్రహ మహా మృత్యుంజయ హోమము అనంతరం శ్రీ శివపార్వతుల కళ్యాణ మహోత్సవం వేద పండితుల మంత్ర భక్తుల జయ జయ ధ్వనుల మధ్య నిర్వహించడం జరిగింది. హనుమ కొండ జిల్లా ఉపాధ్యక్షులు గురజాల శ్రీరామ్ రెడ్డి, మండల అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్, శక్తి కేంద్ర ఇన్చార్జ్ గండు పరశురాం బూత్ అధ్యక్షులు రవీందర్, శివ, విగ్నేష్ , కార్తీక్, గడ్డం వేణు పాల్గొన్నారు.

## బంజారా ప్రజల సమస్యలను పరిష్కరించాలి..!

**-జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ను కలిసిన బంజారా నాయకులు**

**గీసుగొండ,ఫిబ్రవరి25(ప్రజాజ్యోతి):**
పరకాల నియోజకవర్గంలోని బంజారా ప్రజల సమస్యలను పరిష్కరించాలని బంజారా నాయకులు అన్నారు.సోమ వారం రోజున జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ని మర్యాదపూర్వకంగా కలిసారు.బానోతు రాఘువేంద్ర, ఆర్.సి.సి ఫౌండర్ రేవంత్ రాథోడ్,వాంకుడోత్ స్వామి,బోద హరి నాయక్,తదితరులు పాల్గొన్నారు.






# అసెంబ్లీలో చేసిన తీర్మానాలపై గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలి

## - సమన్వయ కమిటీ సభ్యుల సమావేశంలో ఎమ్మెల్యే

**వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి):** అసెంబ్లీలో చేసిన తీర్మానాలపై గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారు. సోమవారం హనుమకొండ భవాని నగర్ లోని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి నివాసంలో నియోజకవర్గంలోని అన్ని మండలాలు, డివిజన్ ల లోని సమన్వయ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కులగనన సర్వే, ఎస్సీ వర్గీకరణ తో తెలంగాణ దేశానికే రోల్ మోడల్ గా నిలుస్తుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కులగన్న సర్వే చేసిన తీరుపై విపక్షాలు చేస్తున్న





దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలన్నారు. ఎస్సీ వర్గీకరణ పై అసెంబ్లీలో చేసిన తీర్మానంపై గ్రామాల్లో కి విస్తృతంగా తీసుకుపోవాలన్నారు. గత 15 నెలల కాలంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, అమలుతీరును ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోయి చర్చించాలన్నారు. గ్రామ, వార్డులలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై చర్చించాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో వారి 10 సంవత్సరాల పాలనలో విఫలమైన తీరుపై చర్చించాలన్నారు. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయుటకు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించాలన్నారు. కులగనన, ఎస్సీ వర్గీకరణ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరుపై గ్రామాల్లోని ప్రజలకి విస్తృతంగా తీసుకెళ్లి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

# పల్లెపాడు దామోదర్ కుటుంబాన్ని పరామర్శించిన చల్లా

**వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):** సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ కార్యదర్శి డాక్టర్ పల్లెపాడు దామోదర్ తల్లి గారు బంగారమ్మ శనివారం మృతి చెందారు. సోమవారం హన్మకొండలోని వారి నివాసంలో ఆమె కుటుంబ సభ్యులను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా బంగారమ్మ మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ నాయకులు నిమ్మగడ్డ వేంకటేశ్వర రావు, గురిజపల్లి ప్రకాష్ రావు, లేతాకుల సంజీవ రెడ్డి, చింతిరెడ్డి మధుసూదన్ రెడ్డి, పోలీస్ ధర్మారావు, పుంద్రు జైపాల్ రెడ్డి, అంకతి నాగేశ్వర్ రావు, సుంకరి శివ, దుబాసి నవీన్ తదితరులు ఉన్నారు.



# నార్కోటిక్ స్నిపర్ డాగ్ టీంతో తనిఖీలు



**వాజేడు, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వాజేడు మండలంలోని పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలోగల పేరూరు, ధర్మవరం గ్రామాలలో ములుగు జిల్లా ఎస్పీ శబరీష్, ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ల ఆదేశాల మేరకు వెంకటాపురం సిఐ బండారి కుమార్ ఆధ్వర్యంలో పేరూరు ఎస్ఐ గుర్రం కృష్ణ ప్రసాద్ సివిల్, సిఆర్పిఎఫ్ సిబ్బందితో కలిసి సోమవారం నార్కోటిక్ స్నిపర్ డాగ్ టీంతో తనిఖీలు చేశారు. గ్రామాలలోని అన్ని కిరాణా షాపులు, పరిసరాలు, చత్తీస్గఢ్ రాష్ట్రం నుండి వచ్చిపోయే వాహనాలను నార్కోటిక్స్ స్నిపర్ డాగ్ టీంతో క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. ఎస్ఐ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ గంజాయికి బానిసై జీవితాలు నాశనం చేసు కోవద్దని, యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకోకుండా తీర్చిదిద్దుకోవాలని అన్నారు. మండలం లో ఎవరైనా గంజాయి విక్రయించిన, గంజాయి చేవించిన చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# శ్రీ పట్టాభి రామాలయ ఆలయనికి నగదు బహుకరణ



**గణపురం ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):** గణపురం మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి దేవాలయంలో మాఘమాసం బహుళ ద్వాదశి సోమవారం నాడు గణపురం వాస్తవ్యులైన దూలం సంజన తిరుపతి గౌడ్ దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది పూజ అనంతరం శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధి కొరకు 10.016 రూపాయలను ఆలయ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన గారికి అందించడం జరిగింది అదేవిధంగా పూజ అనంతరం ఆలయ అర్చకులు నరేష్ తిరుపతి గౌడ్ సంజన దంపతులకి తీర్థ ప్రసాదాలు ఆశీర్వచనాలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బూర రాజగోపాల్ మూల శ్రీనివాస్ బండారు శంకర్ బటిక స్వామి దయ్యాల భద్రయ్య మాదాసు అర్జున్ మాదాసు మొగిలి పాండవుల భద్రయ్యఉన్నారు.

# పశువుల షెడ్డు నిర్మాణంలో రైతులకు శిక్షణ కార్యక్రమం..

**దామెర, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):** పశువుల షెడ్డు నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలని ఎంపిడీవో గజ్జెల విమల తెలిపారు. సోమవారం పశువుల షెడ్డు నిర్మాణంలో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. దామెరలో పశువుల షెడ్డు నిర్మాణంలో రైతులకి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిక్ష ణలో లబ్ధిదారులకు షెడ్డు నిర్మాణం గురించి టెక్నికల్ సబ్జెక్టు వివరించనైనది. పనులు మొదలుపెట్టి మార్చి 15లోగా పూర్తి చేయాలని తెలపడం జరిగింది. రైతులతో ఎంపీడీవో



మాట్లాడడం జరిగింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రైతులకు శిక్షణ నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఏపీవో శారద, ఈసి, టిఎల్, ఎఫ్ఎల్, రైతులు హాజరైనారు.

# నాలుగు మండలాల స్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభం

**వాజేడు, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):** మహాశివరాత్రి సందర్భంగా ములుగు జిల్లా వాజేడు మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన నాలుగు మండలాల స్థాయి వాలీబాల్ పోటీలును సోమవా రం ప్రారంభించారు. ఈ వాలీబాల్ పోటీలను వాజేడు ఎస్ఐ రాజ్ కుమార్ జెండా ఆవిష్కరించి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ ఎలాంటి తారతమ్యాలు లేకుండా క్రీడ దృక్పథంతో పోటీ తత్వాన్ని కనబర చాలని, గెలుపు, ఓటములు అనేది సర్వసాధారణమే అయినప్పటికీ ఓటమి గెలుపుకు నాంది పలుకుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్, నాగారం మాజీ సర్పంచ్ ఆదినారాయణ, సొసైటీ సీఈఓ సత్యనారా యణ, కాంగ్రెస్ నాయకులు దాట్ల వాసు బాబు, కాకర్లపూడి కళ్యాణ్, గ్రామ పెద్దలు, పోటీలో పాల్గొనే వాలీబాల్ టీంలు, యువత, పాల్గొన్నారు.

# గాడి పెల్లి సారంగం కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎస్.ఆర్.ఆర్ ఫౌండేషన్



**రాయపర్తి ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు సోమవారంబాధిత కుటుంబాలకు అండగా ఎస్. అర్ అర్. ఫౌండేషన్. రాయపర్తి మండలం మైలారం గ్రామంలో సోమవారంగాడి పెల్లి సారయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ పంపిణి చేసిన ఎస్. అర్. అర్. ఫౌండేషన్ చైర్మన్, బి. ఆర్. ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ సహాయన్ని వారి కుటుంబ సభ్యులకు ఇచ్చిన రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి, పాక్స్ డైరెక్టర్ గబ్బేట యాకయ్య, పార్టీ ముఖ్య నాయకులు పరుపాటి రవీందర్ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, గబ్బేట కొమురయ్య, కొమ్ము రాజు, ఎల్లస్వామి, చిర్ర దర్గయ్య, లి పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న బలపరిచిన బీసీ అభ్యర్థి పూల రవీందర్ ని భారీ మెజార్టీ తో గెలిపించాలి

**రఘునాథపల్లి, ఫిబ్రవరి 24(ప్రజాజ్యోతి):** వరంగల్, నల్గొండ, ఖమ్మం ,ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్ ను భారీ మెజార్టీ తో గెలిపించాలని తీన్మార్ మల్లన్న టీం స్టేషన్ ఘనపూ ర్ నియోజకవర్గం ఇంచార్జ్ కల కోట బాబు అన్నారు సోమ వారం రోజున రఘునాథపల్లి మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలో పర్యటించి ఎమ్మెల్సీ ఓటు హక్కు కలిగిన ఉపాధ్యాయులను కలసి పేద బడుగు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడే వ్యక్తి పూల రవీందర్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అలాగే రెండవ ప్రాధాన్యత ఓటు సుందర్ రాజ్ యాదవ్ కి వేయాలని అభ్యర్థించారు. టీం సభ్యులు రఘునాథపల్లి మండల కన్వీనర్ గుగులోతూ రమేష్ ఎండి మహ్మద్ గౌస్, సింగాపురం నిఖిల్. జి శ్రీనివాస్ పాల్గొన్నారు.



# బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):** ప్రజా వినతుల పరిష్కారంపై దృష్టి సారించాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా ఇంజనీరింగ్ 13, హెల్త్ సానిటేషన్ 08, ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ) 10, టౌన్ ప్లానింగ్ 33, మంచినీటి సరఫరా 01 మొత్తం 65 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, సిఎంహెచ్ఓ డా. రాజారెడ్డి, బయలజిస్ట్ మాధవ రెడ్డి, హెచ్ఓ లు రమేష్, లక్ష్మారెడ్డి ఇన్చార్జి సిపి రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి, రాజేశ్వర్, పన్నుల అధికారి రామకృష్ణ పాల్గొన్నారు.

# కనకదుర్గమ్మ ఆలయనిర్మాణానికి ఆర్థిక సాయం

**మంగపేట, ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి ):** మంగపేట మండలం బోర్ నర్సాపూర్ లోని కనకదుర్గమ్మ తల్లి అమ్మవారికి గతంలో విగ్రహదాత అయిన కి. శే. జగవంగుల చంద్రశేఖర్ మాజీ సర్పంచ్ మంగపేట వారి కుమారుడు జవంగుల రవీంద్ర, నాగ సరిత దంపతులు అమ్మవారి ఆలయ నిర్మాణానికి తమవంతుగా ఐదు వేల రూపాయలను సోమవారం ఆలయ పూజారి వేణు కి అందజేశారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ ఆ కనకదుర్గమ్మ తల్లి ఆశీస్సులు వారికి వారి కుటుంబం పై ఎల్లవేళలా ఉండాలని అమ్మవారిని రోజు పూజలో వేడుకోవడం జరుగుతుంది అని ఆయన తెలిపారు అమ్మవారి ఆలయం నిర్మాణంలో ఉంది ఇంకా దాతలు ఎవరైనా సహకరించి ఆలయ అభివృద్ధి కి కృషి చేయాలని కోరారు.